ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
మంగళవారం 11 నవంబరు 2025


అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

» ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సాహితీవేత్త, కవి అందెశ్రీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాటల రూపంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జయ జయహే తెలంగాణ అంటూ రాసిన గీతం చరిత్ర పుటలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందెశ్రీకి తగిన గుర్తింపు ఇచ్చేందుకు తాను కూడా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సులోచనాకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు బాలరాజుగౌడ్, కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్

అర్జీలను పరిశీలించి పరిష్కరించండి

» కలెక్టర్ నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. మొత్తం 29 ఫిర్యాదులు రాగా, వీటిలో రెవెన్యూకు సంబంధించి 13, ఇతర శాఖలకు సంబంధించినవి 16 ఉన్నాయి. అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వారికి నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. బాల్యవివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా 'బాల్య వివాహాలను ఆపండి' అనే పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డీఆర్డీవో శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపిక

కొత్తూరు/మాడ్గుల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా టీసాట్, టీజీహెచ్, జీఎంఏ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న వక్తృత్వ పోటీల్లో కొత్తూరు పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని గీత, మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ విద్యార్థులకు సూదిని నచకేతన్ రెడ్డి, కోర్పురి శివ, ఆకుతోట శివకుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు వక్తృత్వ పోటీ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని జిల్లెల్లగూడ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ఈ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని వారు పేర్కొన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 12న టీసాట్ వేదికగా లైవ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చు

జిల్లా వ్యవసాయాధికారి ఉష

ఇబ్రహీంపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ భూముల్లో సాగైన పత్తి, వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఉష తెలిపారు. యాచారం మండలంలోని మేడిపల్లి, కుర్మిద్ద, తాడిపర్తి, నానక్‌నగర్ గ్రామాల్లోని ఫార్మాసిటీ భూముల్లో సాగు చేసిన పత్తి, వరి పంటల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారులు, ఏవోలను కలిసి నమోదు చేసుకోవాలన్నారు. పత్తి పంటను కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవచ్చన్నారు. అలాగే వరి ధాన్యాన్ని దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చని ఆమె సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సబ్సిడీపై అందిస్తుండటంతో జిల్లాలో ఈ ఏడాది లక్ష్యానికి మించి పంటను సాగు చేస్తున్నారు. ఆయిల్ పామ్ పంట లాభదాయకంగా ఉంటుందని అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తుండటంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. ఈ ఏడాది జిల్లాలో 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1500 ఎకరాల్లో సాగు చేశారు. మరో 2546 ఎకరాల్లో పంటల సాగుకు రైతులు ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మున్ముందు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.



లక్ష్యం మించేలా!


ఆయిల్ పామ్ సాగుపై రైతుల ఆసక్తి

- ఈ ఏడాది టార్గెట్ 5వేల ఎకరాలు
- 1500 ఎకరాల్లో సాగు
- మరో 2,546 ఎకరాలకు సాగుకు రిజిస్ట్రేషన్
- డిసెంబర్ తరువాత 3వేల ఎకరాలు లక్ష్యం
- ఆకర్షిస్తున్న ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు
- స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న రైతులు

ఈ ఏడాది అంచనాలను దాటిన సాగు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో జిల్లాలో రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ తోటలను సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో ఈ ఏడాది లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు సాగుచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి ఈ ఏడాది జిల్లాలో 3750 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. అయితే రైతుల ఆసక్తిని చూసి

మిగతా 8వ పేజీలో...



అంతర పంటలకు అదనపు సాయం

అలాగే ఆయిల్‌పామ్ తోట సాగు చేస్తున్న రైతులకు అదనపు సాయం కూడా ప్రభుత్వం చేస్తోంది. ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలు సాగు చేసుకుంటే ఆర్థిక సహాయం అందచేస్తోంది. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అయిదేళ్లకు పంట చేతికి వస్తుంది. ఆ తరువాత ప్రతి ఏటా ఎకరానికి రూ.లక్షన్నర వరకు ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే మొదటి నాలుగేళ్ల పాటు రైతుకు ఆదాయం ఉండదు కనుక ఈ కాలంలో ఆయిల్ పామ్ తోట మధ్యలో అంతర పంటసాగు కోసం ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ఒక్కో ఎకరానికి ప్రతి ఏటా రూ.4200 చొప్పున నాలుగేళ్ల పాటు ఈ సహాయం అందించనున్నారు. సాగు మొదలైన ఏడాది నుంచి ఈ సహాయాన్ని రైతు ఖాతాకు నేరుగా జమ చేస్తారు.

రైతు సంఘాలకు టార్గెట్లు

ఈ ఏడాది మహేశ్వరం డివిజన్‌లో 1200 ఎకరాలు, చేవెళ్ల డివిజన్‌లో 750, ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 1150, షాద్‌నగర్ డివిజన్‌లో 1900 కలిపి మొత్తం 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఆమనగల్, కడ్తాల్, చేవెళ్ల, మాడ్గుల, ఫారూఖ్‌నగర్, కేశంపేట, తలకొండపల్లి మండలాల్లో అత్యధికంగా 350 ఎకరాల చొప్పున సాగు చేయనున్నారు. ఆయిల్‌పామ్ తోట సాగు పెంచేందుకు ప్రభుత్వం రైతు సహకార సంఘాల తోడ్పాటు తీసుకుంటోంది. జిల్లాలో 39 రైతు సహకార సంఘాలుండగా ఒక్కో సంఘానికి 100 ఎకరాల చొప్పున లక్ష్యంగా నిర్ణయించింది. దీంతో రైతు సంఘాల ద్వారానే 3,900 ఎకరాల సాగు జరుగనుంది.

ఎకరం భూమికి రూ.60 లక్షలు ఇవ్వాలి

నకిలీ సర్టిఫికెట్లున్న వారికి పరిహారం ఇవ్వొద్దు

ఆర్‌డీవో అనంతరెడ్డిని కోరిన మొండిగౌరెల్లి రైతులు

యాచారం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఎకరం అసైన్డ్ భూమి ఉన్నవారికి రూ.60లక్షల పరిహారం అందించాలని, అలాగే సర్టిఫికెట్లు లేకుండా చాలా మంది గతంలో ఉన్న వీఆర్‌వోలతో పహణీలో పేరు రాయించుకున్న వారు పరిహారం పొందకుండా చర్యలు తీసుకోవాలని మొండిగౌరెల్లి రైతులు ఆర్‌డీఓను కోరారు. సోమవారం యాచారం తహసీల్దారు కార్యాలయంలో ఆయనను కలిసి భూముల సర్వే విషయంపై వారు మాట్లాడారు. ఎలాంటి పట్టాపాస్‌బుక్‌లు, అసైన్డ్ సర్టిఫికెట్లు లేకుండా కాస్తులో ఉన్నామని, పహణీలో పేరు చూపి పరిహారం పొందడానికి కొందరు యత్నిస్తున్నారని తెలిపారు. వారికి పరిహారం ఇవ్వమని తమకు హామీ కావాలని రైతులు డిమాండ్ చేశారు. ఎంక్రోచ్‌మెంట్ పేరుతో కూడా పరిహారం ఇవ్వరాదని రైతులు ప్రధానంగా డిమాండ్ చేశారు. తమకు పరిహారం విషయంలో నిర్దిష్టమైన హామీ ఇచ్చేదాక భూముల సర్వే చేయరాదని రైతులు ఆర్‌డీఓను కోరారు. ఎకరం భూమికి రూ.60లక్షల ఇవ్వకుంటే భూముల సర్వేను అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. భూములకు ధర పెంపు తన పరిధిలో లేదని, ధర నిర్ణయించాల్సింది ప్రభుత్వమని ఆర్‌డీఓ అనంతరెడ్డి రైతులకు సూచించారు. తాము రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆర్‌ఐ బి.రామకృష్ణ తదితరులున్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు గొప్ప ముందడుగు

- » ప్రజల భాగస్వామ్యంతోనే విద్యావ్యవస్థ బలోపేతం
- » వసతులతో పాటు బోధనా ప్రమాణాలు పెరగాలి
- » తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కేశవరావు
- » ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ సందర్శన


ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో మాట్లాడుతున్న కేశవరావు

మంచాల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్యావ్యవస్థ పురోగతి సాధిస్తుందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో కలిసి సోమవారం ఆయన ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. మోడల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ప్రభుత్వం ఈ పాఠశాలను ఎంపిక చేయగా, స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఇక్కడి క్యాంపస్‌లో చేపడుతున్న మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునికీకరించబడిన పాఠశాల భవనాలు, ఇంటీరియల్ ఏర్పాట్లు, ప్రత్యేక ఆటస్థలాలు, డైనింగ్ హాల్స్, తరగతి గదుల్లో నూతన ఆవిష్కరణలను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాకమిటీ ప్రతినిధులతో సమావేశమై పాఠశాల అభ్యున్నతిపై ఆరా తీశారు. విద్యార్థులను ప్రత్యేకంగా కలిసి విద్యాబోధన, మధ్యాహ్న భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత పబ్లిక్ స్కూల్స్‌లో ఇంకా ప్రభుత్వ పరంగా కావాల్సిన వనరులపై విద్యాశాఖ అధికారులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కేశవరావు మాట్లాడుతూ.. పిల్లలను వారి అభీష్టానికే వదిలేయకుండా రోజువారీగా మానసిక ప్రవర్తనపై దృష్టిసారించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యాప్రమాణాల పెంపునకు అధ్యాపకులు నిరంతర కృషి చేయాలని, విద్యార్థుల నచ్చేలా విద్యాబోధన ఉంటే ప్రభుత్వ పాఠశాలలు మరింత పురోగతి సాధిస్తాయని చెప్పారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాల్సిన అవసరముందని, ఇందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు గొప్ప ముందడుగుగా కీర్తించారు. ఇక్కడి పబ్లిక్ స్కూల్‌లో కొనసాగుతున్న పురోగతి బాగుందని, తన అనుభవాలను ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. మాజీ సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, చీమల జంగయ్యయాదవ్, విద్యాకమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, లాలగారి జంగయ్య, నూకం రాజు, మార సురేష్, చిందం శ్రీశైలం, ఎస్‌డీఎఫ్ పద్మజ, డీఈవో సుశీంద్రరావు, ఎంఈవో రాందాస్, ప్రధానోపాధ్యాయుడు గిరిధర్ గౌడ్ పాల్గొన్నారు.

వైన్ షాప్‌ను తరలించండి

- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కలెక్టరేట్ ఎదుట కోకాపేట్ వాసుల ఆందోళన



7

రెండున్నరేళ్లవుతున్నా..!

- పూర్తికాని గొల్లగూడ పంచాయతీ భవన నిర్మాణం
- స్లాబ్ వరకు పనులు..
- చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని పాలకులు...
- ఆందోళనలో గ్రామస్తులు


అర్ధంతరంగా ఆగిపోయిన పంచాయతీ భవన నిర్మాణం

చేవెళ్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వ హయాంలో చేవెళ్ల మండలం గొల్లగూడ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 2023లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే యాదయ్య భవన నిర్మాణానికి ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కానీ కాంట్రాక్టర్ పంచాయతీ భవన నిర్మాణం స్లాబ్ వరకు చేసి, గోడలు నిర్మించడం ఆపేశాడు. రెండున్నరేళ్లవుతున్నా పనులు ముందుకు సాగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పనులు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని

మిగతా 8వ పేజీలో...

నిర్మాణం పూర్తి చేయాలి



పంచాయతీ భవన నిర్మాణం స్లాబ్‌వరకు చేపట్టి ఆపేశారు. పంచాయతీ ఏర్పాటైనప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతోంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి అర్ధంతరంగా నిలిచిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

- గురుశంకర్ వరప్రసాద్, గొల్లగూడ గ్రామం

సమస్యలను పరిష్కరించాలి

» మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ్మా


సమావేశంలో మాట్లాడుతున్న గోరెంకల నర్సింహ్మా

శంషాబాద్ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ్మా అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామంలో నిర్వహించిన మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలోని మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్‌లో 200 ఎకరాల్లో మార్కెట్ యార్డులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, అదే యార్డులో చేపల మార్కెట్‌కు 20 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. చెరువులు, కుంటలు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతీ సొసైటీకి రూ.10లక్షలు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎఫ్‌టీఎల్ హద్దులు కొలిచే బోర్డులను ఏర్పాటు చేయడం, 50 ఏళ్లకు పైబడిన ప్రతీ మత్స్య కార్మిక సభ్యుడికి వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ నెల 18న కడ్తాల్‌లో జరుగనున్న జిల్లా మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. మత్స్య కార్మిక సంఘం శంషాబాద్ మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా రాజేశ్‌ఖన్నా, అధ్యక్షుడిగా నీరటి మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, ఉపాధ్యక్షులుగా నీరటి మహేశ్, మల్లేశ్, ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోజ్, కోశాధికారిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా రాజేందర్, శ్రీను, రమేశ్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నర్సింహ్మా, సురేశ్, అరవింద్, శేఖర్, నాగం సత్తయ్య, ఆంజనేయులు, శ్రీను, రాఘవేందర్ పాల్గొన్నారు.

16వ సెషన్స్ జడ్జిగా స్వాతిరెడ్డి బాధ్యతల స్వీకరణ

15న నిర్వహించే ప్రత్యేక లోక్‌అదాలత్‌పై పోలీస్ అధికారులతో సమావేశం


పోలీస్ అధికారులతో సమావేశమైన జడ్జి స్వాతిరెడ్డి

షాద్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): 16వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా న్యాయమూర్తి స్వాతిరెడ్డి సోమవారం షాద్‌నగర్ కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌గా ఈ నెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవితో కలిసి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్‌లో పెద్ద మొత్తంలో కేసులు పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని పోలీస్ అధికారులకు సూచించారు. కక్షిదారులు కూడా రాజీ మార్గమే రాజమార్గమన్న ఆలోచనతో కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, షాద్‌నగర్ టౌన్ సీఐ విజయకుమార్, కేశంపేట సీఐ నరహరి, కొత్తూరు ఎస్సై గోపాలకృష్ణ, నందిగామ ఎస్‌ఐ యాదయ్య, కొందుర్గు ఎస్‌ఐ రవీందర్‌నాయక్, చౌదరిగూడ ఎస్‌ఐ నక్కునాయక్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

హైటెన్షన్ లైన్ రీ సర్వేను

అడ్డుకున్న రైతులు


అధికారులతో మాట్లాడుతున్న రైతులు

కడ్తాల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బీదర్ నుంచి మహేశ్వరం వరకు నిర్మించ తలపెట్టిన 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ రీ సర్వేకు వచ్చిన అధికారులను కడ్తాల్ మండల కేంద్ర రైతులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కొందరి ఒత్తిడి మేరకు అలైన్‌మెంట్‌ను తమ పొలాల మీదుగా తీసుకుపోవడం సరికాదని వారు అభ్యంతరం తెలిపారు. బీదర్ నుంచి మహేశ్వరం వరకు పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో 765 కేవీ హైటెన్షన్ లైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సాగు చేసుకుంటున్న పంట పొలాల మీదుగా హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేయవద్దని కొన్ని నెలల నుంచి రైతులు అభ్యంతరం తెలుపుతూ వస్తున్నారు. పలుమార్లు టవర్ల వద్దకు వెళ్లి అడ్డుకున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. కేంద్రం మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను భూ నిర్వాసితులు కలిసి తమకు అన్యాయం జరుగకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు. దీంతో కేంద్రం ఆదేశానుసారం సోమవారం అధికారులు రీ సర్వేకు పవర్ గ్రిడ్ అధికారులు కడ్తాలకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. సర్వేకు ఎంపిక చేసిన ప్రాంతంలో పంట పొలాలు, పాడి, కోళ్ల పరిశ్రమలు, 50 మీటర్ల దూరం నుండి గ్రామం ఉందని అధికారులకు రైతులు తెలిపారు. లోగడ ఎంపిక చేసిన విధంగానే తమకు అన్యాయం జరుగకుండా అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరారు. తమ పొలాల మీదుగా విద్యుత్ లైన్ సర్వే చేపడితే ఎంతటి పోరాటాలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతులు సత్యం యాదవ్, వెంకటేశ్వర శర్మ, మల్లేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, సురేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, యాదయ్య, శ్రీను, రాములు,మహేశ్, శ్రీకాంత్ రెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజేశ్ కన్నారెడ్డి, లింగారెడ్డి, లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, మల్లేశ్, జంగయ్య, శ్రీను, చెన్నయ్య, కుమార్, మల్లయ్య, అంజయ్య, బబ్లు, కరుణాకర్, రవి తదితరులు ఉన్నారు.

సర్వే అధికారుల అడ్డగింత


అధికారులకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

కడ్తాల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు రీసర్వేకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. గ్రామ సభతో పాటు భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించి కోల్పోయే భూమికి ఏ మేర పరిహారం ఇస్తారో తెలిపాకే భూముల వద్దకు రావాలని అభ్యంతరం తెలిపారు. కడ్తాల మండలం ఎక్వాయిపల్లి గ్రామ సమీపం మీదుగా నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం పనులకు సంబంధించి పరిహారం అందించేందుకు భూముల్లో సాగుచేసిన పంటలు, పొలాల్లో ఉన్న చెట్లు, బోరుబావులు, తాటి చెట్లు, ఉద్యాన పంటల వివరాల సేకరణకు కలెక్టరేట్ నుంచి భూసేకరణ డీటీ విజయ్, కడ్తాల ఆర్‌ఐ వాహెద్‌లు, సీఐ గంగాధర్, సిబ్బందితో కలిసి ఎక్వాయిపల్లికి సోమవారం వచ్చారు. దాంతో రైతులు, స్థానికులు అక్కడికి చేరుకుని రోడ్డు నిర్మాణానికి తీసుకునే భూములకు పరిహారం ఎంత ఇస్తారో తెలుపకుండా, చర్చలు జరుపకుండా, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఎలా సర్వేకు వచ్చారని అధికారుల ఎదుట వాపోయారు. స్పష్టత ఇచ్చేవరకు సర్వే చేపట్టవద్దని రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. రైతులతో కలెక్టర్ సమావేశం జరిపి పరిహారం తేల్చాకే సర్వే చేయాలని తెలుపడంతో అధికారులు వెనుదిరిగి పోయారు.



కలెక్టరేట్ ఎదుట కోకాపేట్ వాసుల నిరసన

వైన్ షాప్‌ను తరలించండి

» ఇబ్బంది పడుతున్న ప్రజలు

» కలెక్టరేట్ ఎదుట కోకాపేట్ వాసుల ఆందోళన

ఇబ్రహీంపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోకాపేట్‌లో ఆర్‌ఆర్ ఆర్ స్పిరిట్స్ లిక్కర్ షాప్, పర్మిట్ రూంను జనావాసాలకు దూరంగా తరలించాలంటూ పలు కాలనీల వాసులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. వైన్ షాపు కారణంగా కొందరు రోడ్లపైనే తాగుతూ న్యూసెన్స్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు ఈ రోడ్డుపై నుంచి వెళ్లడానికి భయపడుతున్నారని జెమ్ నక్షత్ర, సెరినిటీ పార్క్, ఎర్త్‌వుడ్స్ వాసులు ఆందోళన వెలిబుచ్చారు. ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ఈ వైన్‌షాప్‌ను వెంటనే మరోచోటకు తరలించాలని కోరారు.

నెరవేరిన దశాబ్దాల కల

» ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే శంకర్



దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఓ పూట తిన్నా.. తినకపోయినా సొంతిల్లు ఉంటే బాగుండు అని నిరుపేదలు అనుకుంటారు.. అలాంటి కలను నెరవేరుస్తామని, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన హాజరై దంపతులకు నూతన వస్త్రాలు, కానుకలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకొని.. ఇంటి గృహప్రవేశాలు చేసుకోవడం హర్షణీయమన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, కొందుర్గు మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం



బాధితులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఇటీవల మీర్జాగూడ సమీపంలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో భాగంగా మృతిచెందిన టిప్పర్ డ్రైవర్ ఆకాశ్ ధన్యా కామ్లే(23) కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చెక్కును సోమవారం ఎమ్మెల్యే ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆర్డీవో చంద్రకళ, డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్ర, జూనియర్ అసిస్టెంట్ మహేందర్, పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆగిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మరకత శివలింగాన్ని దర్శించుకున్న హైడ్రా కమిషనర్ సతీమణి



లావణ్యకు శివలింగం చిత్రపటాన్ని అందిస్తున్న కమిటీ సభ్యులు

శంకర్‌పల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): చందిప్ప గ్రామంలో గల మరకత శివలింగాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య దర్శించుకున్నారు. సోమవారం మండలంలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం కావడంతో ఉదయం తశివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెను సత్కరించి శివలింగం చిత్రపటాన్ని బహూకరించారు. ఎంపీడీవో వెంకయ్య, ఆలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి, కమిటీసభ్యులు హన్మండు, అర్చకులు సాయిశివ, ప్రమోద్, వీరేశం తదితరులు ఉన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం



శంషాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌లోని సుప్రసిద్ధ శ్రీ వెండికొండి సిద్ధేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్తీక సోమవారం కావడంతో వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన కార్తీక మాస దీపోత్సవంలో పాల్గొన్నారు. ప్రధాన పూజారి మాడుపతి నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కొండతో పాటు ప్రాంగణం కార్తీక దీపాలతో శోభాయమానంగా కనిపించింది.

నేడు రాంపల్లిదాయరకు మంత్రుల రాక

కీసర, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాంపల్లి దాయరలోని బాల వికాస కేంద్రానికి మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రానున్నారని బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 10గంటలకు సోషల్‌స్టార్టప్ ఇంపల్స్-2025 పేరిట జరిగే ప్రారంభ కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని, దేశవ్యాప్తంగా 1000మంది సామాజిక వ్యాపారవేత్తలు, ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు, వ్యాపార రంగ నిపుణులు ఇందులో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 70కిపైగా సామాజిక వ్యాపార ఉత్పత్తులను సోషల్ స్టార్టప్ ఎక్స్‌పోలో ఆవిష్కరిస్తామని తెలిపారు.

» డబ్బులు ఇవ్వనందుకు ఇంటి యజమానిపై దాడి

హిజ్రాల వీరంగం

కీసర రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): డబ్బులు ఇవ్వనందుకు ఇంటి యజమానిపై హిజ్రాలు దాడిచేసిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బీహెచ్‌ఈఎల్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి సదానందం దమ్మాయిగూడ మున్సిపాలిటీ చీర్యాల్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో రెండు ఇళ్లను కొనుగోలు చేశాడు. మూడు నెలల కిందట తన తల్లి మృతిచెందడంతో గృహప్రవేశం కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నాడు. కాగా మూడు నెలల అనంతరం ఈ నెల 8న(శనివారం) తన ఇంటిని చూసుకునేందుకు తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఇక్కడికి చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. 9వ తేదీన(ఆదివారం) ఉదయం ఇద్దరు హిజ్రాలు అక్కడికి వచ్చి గృహప్రవేశం చేశారు కాబట్టి తమకు రూ.లక్ష ఇవ్వాలని సదానందను డిమాండ్ చేశారు. తన దగ్గర అంత డబ్బు లేదని, తను ఇవ్వలేనని, ఇబ్బందుల్లో ఉన్నానని ప్రాధేయపడినా వినలేదు. పైగా తనను, తన భార్య, పిల్లలను దుర్భాషలాడటం మొదలుపెట్టారు. విసిగి పోయిన సదానందం వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు మూడు ఆటోల్లో దాదాపు 15మంది హిజ్రాలు సదానందం ఇంటి వద్దకు వచ్చి అతడితో వాగ్వాదానికి దిగారు. పైగా గేటు పైకిఎక్కి. దాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారు.



గాయాలతో సదానందం

సదానందం వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిలో కొంత మంది సదానందంపై కర్రలతో దాడి చేశారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సదానందం తలకు, శరీరానికి తీవ్రగాయాలు కావడంతో హిజ్రాలు అక్కడి నుంచి పరారయ్యారు. కాలనీ వాసులు సదానందంను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. కుషాయిగూడ ప్రాంతానికి చెందిన హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు పోలీసులను కోరారు.

నిరుపేదలకు న్యాయం చేయాలి

కీసర, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు న్యాయం చేయాలని బీసీ ఉద్యమ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం, కాంచివానిసింగారంలో నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి, పొజిషన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని సోమవారం కీసర ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాకు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. నిరుపేదలకు ప్రభుత్వం స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పట్టాలు ఇచ్చినవారికి అధికారులకు స్థలాలు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం పోలీసులు ధర్నాను విరమింపచేశారు.

మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డికి సేవారత్న జాతీయ అవార్డు



సేవారత్న జాతీయ అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి

చేవెళ్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామం మాజీ సర్పచ్ పట్లోళ్ల హన్మంత్‌రెడ్డికి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. అయితే కమ్మెట గ్రామానికి సర్పంచ్‌గా, వ్యక్తిగతంగా అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక పత్రాన్ని హన్మంత్‌రెడ్డికి అందజేశారు. డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ అవార్డును అందుకుంటారని చెప్పారు. హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామానికి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించిన తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే కమ్మెట గ్రామం తాజీ మాజీ సర్పంచ్ తలారి తులసీరాజుకు ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనే కరుణాకర్‌రెడ్డి, నాయకులు సురేందర్‌గౌడ్, ఆంజనేయులు బాలకృష్ణ, రాంచంద్రయ్య, వెంకటేశ్, సంపత్‌కుమార్, ఆనంద్ ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఆయన సోమవారం తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ సుధీర్, మైనార్టీ సంక్షేమాధికారి రాజేశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, యంగ్ ఓరేటర్స్ క్లబ్ జిల్లా ప్రోగ్రాం అధికారి విజయకుమార్‌తో కలిసి యంగ్ ఓరేటర్స్ క్లబ్ బాలల దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 14వ తేదీన అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారి ఎదుట విద్యార్థులు యంగ్ ఓరేటర్స్ క్లబ్‌ల ద్వారా నేర్చుకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించేలా సంసిద్ధం చేయాలని ఆయన తెలిపారు.

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు భరోసా

» ఎమ్మెల్యే, చీఫ్ విప్, ఎంపీల హామీ

తాండూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి, బందెప్ప దంపతులు చేవెళ్ల బస్సు ప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే. ఈ దంపతుల మృతితో వారి కూతుళ్ల భవానీ, శివలీల అనాథలయ్యారు. వీరికి అమ్మమ్మ తప్ప ఎవరూ లేరు. దీంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న వారికి ప్రజాప్రతినిధులు భరోసానిచ్చారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించి ఎంత వరకు చదివితే అంత వరకు చదివించే బాధ్యత తాను తీసుకుంటానని హామీఇచ్చారు. తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. అదేవిధంగా శాసనమండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి పరామర్శించి పిల్లలు అనాథలు కాకుండా తమ ట్రస్టు ద్వారా ఆదుకుంటామని తెలిపారు. చిన్నారులకు ఎల్లవేళలా తోడ్పాటునందిస్తానని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎంత వరకు చదివితే అంత వరకు చదివిస్తానన్నారు. అదేవిధంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తమ ఆస్పత్రిలోనే నర్సింగ్ లేదా ఇతర ఉద్యోగం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లు, ఈ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.

సీఎం చొరవతో అభివృద్ధి

» జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని జానకంపల్లిలో రూ.29లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. బొంరాస్‌పేట్-ముద్దాయిపేట్ నుంచి జానకంపల్లి, మహంతీపూర్ మీదుగా దేవనూర్ వరకు బీటీరోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే గడిమైలారంలో సోమవారం రీడింగ్ రూమ్‌ను ప్రారంభించారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయాలు, రీడింగ్ రూమ్‌లు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నాయకులు రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి, వెంకట్రాములుగౌడ్, నర్సిములునాయుడు, మల్లికార్జున్, నాందార్‌పూర్ మల్లికార్జున్, దేశ్యానాయక్, అంజిలయ్య, మహిపాల్ పాల్గొన్నారు.




రీడింగ్ రూమ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

రుణాలు మంజూరు చేయాలి

» డీఆర్డీవో సాంబశివరావు

శామీర్‌పేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బ్యాంకర్లు ఇబ్బందులు పెట్టకుండా స్వయం సహాయక సంఘాలకు (సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్స్), పీఎం స్వయంనిధి గ్రూపులకు, చిన్న తరహా స్వయంఉపాధి వ్యాపారులకు రుణాలను మంజూరు చేయాలని మేడ్చల్ డీఆర్డీవో సాంబశివరావు సూచించారు. శామీర్‌పేట ఎంపీడీవో హాల్‌లో సోమవారం జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరాబ్యాంక్ శామీర్‌పేట బ్రాంచ్ సహకారంతో డీఆర్డీవో సాంబశివరావు వివిధశాఖల బ్యాంకర్లతో జాయింట్ మున్సిపల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ(జేఎంఎల్‌బీసీ), బీఎల్‌బీసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ.. ప్రాధాన్యత రంగాలైన రిటైల్ అగ్రికల్చర్, ఎమ్మెస్ఎంఈ, హెచ్ఎల్, ఈఎల్, ఎస్‌హెచ్‌జీ లింకేజీలు, పీఎం స్వయంనిధి, పీఎం పథకాల వారికి, స్వయం ఉపాధి వర్తకులకు సకాలంలో రుణాలను మంజూరు చేయాలన్నారు. జిల్లా లీడ్‌బ్యాంక్ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ.. సంబంధిత బ్యాంకుల వారు మంజూరు చేస్తున్న రుణాల పట్ల తప్పనిసరిగా ఏసీపీ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో శామీర్‌పేట డీపీఎం విలాస్‌రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, వ్యవసాయాధికారి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ సీడ్‌తో ఎంతో మేలు



రైతులతో వ్యవసాయ శాస్త్రవేతలు, అధికారులు

కేశంపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఫౌండేషన్ సీడ్‌తో ఎంతో మేలు ఉంటుందని, విత్తనాల సమస్య పరిష్కారమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి తెలిపారు. చౌల్లపల్లికి చెందిన జిల్లెల శ్రీనివాసులు, సాటు భూపాల్‌లు రాజేంద్రనగర్ వరిపరిశోధన కేంద్రంలో ఆవిష్కరించిన కేఎన్ఎం 1638 విత్తన రకాన్ని సాగు చేశారు. ఈ వరి పైరును సోమవారం షాద్‌నగర్ ఏడీఏ రమాదేవి, మండల వ్యవసాధికారి శిరీష, ఏఈవోలు నిఖిల్, ప్రశాంత్, సుధాలు రైతులతో కలిసి శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత శ్రీదేవి మాట్లాడుతూ ఫౌండేషన్ సీడ్‌తో రైతులు స్వతహాగా విత్తనోత్పత్తి చేసుకుని నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఏడీఏ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు కేఎన్ఎం 1638 విత్తనోత్పత్తి విత్తనాల మినీ కిట్లను అందించామని వివరించారు. ఈ సందర్భంగా రైతులను అభినందించారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఎన్‌పీఆర్డీ సభ్యులు

దివ్యాంగుల సంక్షేమ శాఖను 'ప్రత్యేకం'గా గుర్తించాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తిస్తూ జీవో నెంబర్-34ను అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్డీ) డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మూడేళ్ల క్రితం తీసుకువచ్చిన జీవో-34ను అమలు చేస్తూ జిల్లాస్థాయిలో వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను తిరిగి నియమించాలని కోరారు.



అమ్మవారి పూజలో భక్తులు

మైసిగండిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కడ్తాల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మైసిగండి మైసమ్మ దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. ఆరు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగాయి. ముగింపు వేడుకల్లో భాగంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. భక్తుల మైసమ్మ నామస్మరణతో మైసిగండి దేవాలయం మార్మోగింది. పూర్ణాహుతితో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ ఉత్సవాలను ముగించారు. టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహులు మైసిగండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో స్నేహలత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, తులసీరామ్ నాయక్, శేఖర్ గౌడ్, భాస్కర్, అరుణ్, జ్యోతి, ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ గీత, హీరాసింగ్, జవహర్‌లాల్ నాయక్, తులసీరామ్ నాయక్, పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు పాటుపడాలి

» గోశాల నిర్వాహకుడు ధరంరాజ్‌రాంఖా



హోమం నిర్వహిస్తున్న నిర్వాహకులు

శంషాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రకృతిని రక్షించడమే నిజమైన ఆరాధన అని, అందుకోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సత్యం శివం సుందరం గోశాల నిర్వాహకుడు ధరంరాజ్‌రాంఖా అన్నారు. సోమవారం గోశాలలో అన్నకూట్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ ఏర్పాటుచేసిన మహా హోమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ధరంరాజ్ మాట్లాడుతూ ప్రేమ, విశ్వాసం, పర్యావరణ పరిరక్షణ కోసం అన్నకూట్ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలువురు కళాకారులు ప్రకృతిపై ప్రదర్శన నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

» ఈనెల15 వరకు రిజిస్ట్రేషన్ గడువు

హైదరాబాద్, నవంబరు 10 (ఆంధ్ర జ్యోతి): స్వగృహ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేసిన లేఅవుట్లలోని ప్లాట్లనుబహిరంగ వేలం ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నగరానికి సమీపంలో ఉన్న తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్రాంతాల్లోని 163 ఓపెన్ ప్లాట్లను నవంబరు 17, 18 తేదీల్లో బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు కార్పొరేషన్ డైరెక్టర్ వీపీ గౌతం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓఆర్‌ఆర్‌కు చేరువలోని తొర్రూర్‌లో 200 నుంచి 500 గజాల విస్తీర్ణంలో ఉన్న 125 ప్లాట్లు, కుర్మల్‌గూడలో 200-300 గజాల విస్తీర్ణంలో ఉన్న 25 ప్లాట్లు, బహదూర్‌పల్లిలో 200- 1000 గజాల విస్తీర్ణంలో ఉన్న 13 ప్లాట్లను విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ ప్లాట్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, రిజిస్ట్రేషన్‌కు ఈనెల 15 వరకు గడువు ఉందని తెలిపారు. పెద్ద అంబర్‌పేటలోని అవికా కన్వెన్షన్‌లో వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



తాటిపర్తిలో ప్రజలతో మాట్లాడుతున్న ఏసీపీ కేపీవీ రాజు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

యాచారం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తాటిపర్తి గ్రామస్తులకు హితవు పలికారు. సోమవారం హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీసులు తాటిపర్తిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమైనవన్నారు. గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారమందించాలన్నారు. బడీడు పిల్లల చేత పనులు పొలం పనులు చేయించరాదన్నారు. ఆయన వెంట హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ తదితరులున్నారు. కాగా, మేడిపల్లిలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. డ్రైవింగ్ పత్రాలు, ఆర్‌సీలు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. కొందరికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఆమనగల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. కాలె రాకేశ్ 80 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు సమకూర్చారు. రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకుడు గుండ్రాతి కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దేవరశెట్టి మహేశ్‌లు అందించారు.

తీరని లోటు.. అందెశ్రీ మరణం

- ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యమకారులు
- ఆయన మృతిపట్ల సంతాపం.. నివాళి

షాద్‌నగర్ అర్బన్/ఆమనగల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా కవి అందెశ్రీ మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు అంజయ్యయాదవ్ అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ క్యాంపు ఆఫీసులో సోమవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి అంజయ్యయాదవ్ అందెశ్రీ చిత్రపటానికి పూల మాలలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి.. అందెశ్రీ రాసిన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. అందెశ్రీ మరణ వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కాగా, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం షాద్‌నగర్‌శాఖ అధ్యక్షుడు పి.వెంకట్‌రాం రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు షాద్‌నగర్ చౌరస్తాలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి అందెశ్రీ రాసిన పాటలు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాయని గుర్తుచేశారు. అందెశ్రీ మరణం పట్ల ప్రముఖ న్యాయవాది, బీజేపీ నాయకుడు చెంది మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, కమ్మ సేవా సమితి షాద్‌నగర్ అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠా న్మరణం సాహితీ లోకానికి తీరని లోటు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో, రాష్ట్ర సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన మృతి పట్ల డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కాసు శ్రీనివాస్‌రెడ్డి, మండ్లీ రాములు, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, సాయిరెడ్డి, రమణారెడ్డి, జగన్, మానయ్య, తదితరులు సంతాపం తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దారెడ్డి అభినవ్‌రెడ్డి సంతాపం తెలిపారు. భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.



షాద్‌నగర్ అర్బన్ : అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అంజయ్యయాదవ్, నాయకులు



షాద్‌నగర్ చౌరస్తాలో అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు



ఆమనగల్లు : అందెశ్రీ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దారెడ్డి అభినవ్‌రెడ్డి

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మల్లేశ్(ఫైల్)

కేశంపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండల కేంద్రంలోని చంద్ర గార్డెన్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడకు చెందిన అబ్బి మల్లేశ్(45) అదే గ్రామానికి చెందిన కందాడ యాదయ్యకు చెందిన బైక్‌పై ఉదయం 8గంటల సమయంలో తన అమ్మమ్మ ఊరైన కాకునూర్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలో కేశంపేట-కాకునూర్ రోడ్డులో చంద్రగార్డెన్ వద్ద ముందు వెళ్తున్న సైకిల్‌ను తప్పించబోయి అదుపుతప్పి కిందపడి పోయాడు. తలకు తీవ్రగాయమై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సైకిల్‌పై వెళ్తున్న నర్సింహాచారి కిందపడటంతో స్వల్పగాయాలయ్యాయి. సీఐ నరహరి సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. మల్లేశ్ మృతిపై అనుమానం ఉందని, గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతోనే మృతిచెంది ఉంటాడని మృతుడి చిన్నాన్న భిక్షపతి ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

13 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

శంకర్‌పల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు సోమవారం రాత్రి మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సేకరించిన బియ్యాన్ని శంకర్‌పల్లి మండలంలోని జన్వాడలో డంప్ చేస్తుండగా పట్టుకున్నారు. 13టన్నుల బియ్యం, డీసీఎం, 5 ఆటోలను సీజ్ చేశారు. బియ్యం తరలిస్తున్న మొయినాబాద్ మండలానికి చెందిన మహబూబ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సివిల్ సప్లై అధికారి రవీందర్ నాయక్ ఫిర్యాదు మేరకు మోకిల పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్యం మించేలా!

(ఐదో పేజీ తరువాయి)

లక్ష్యాన్ని 5వేల ఎకరాలకు పెంచారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలకు రైతులు ఆకర్షితులై ఎక్కువ విస్తీర్ణంలో తోటలను సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో ఈ ఏడాది 5వేల ఎకరాల లక్ష్యాన్ని కూడా దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే గతంలో జిల్లాలో ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని పెంచేందుకు ప్రయత్నించినప్పటికీ పెద్దగా ఫలితాలు రాలేదు. దీంతో గత ఏడాది వరకు జిల్లాలో మొత్తం ఆయిల్ పామ్ తోటలు 2,100 ఎకరాలు మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది ప్రభుత్వం, అధికారులు చేస్తున్న కృషి ఫలితంగా ఆయిల్ పామ్ తోటల సాగు గణనీయంగా పెరుగుతోంది. రాష్ట్రంలో ఈ పంట సాగు భారీగా పెంచేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆయా జిల్లాలకు లక్ష్యాలు కేటాయించి, ఈ మేర ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోంది. ఈ పంట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అధికారులు సదస్సులు నిర్వహించారు. ఆయిల్ పామ్ పంట భవిష్యత్‌లో లాభదాయకంగా ఉంటుందని రైతులకు అధికారులు వివరించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఉద్యానశాఖ జిల్లా అధికారి సురేష్ ఆయిల్ పామ్ సాగు, లబ్ధిదారుల ఎంపిక కోసం నలుగురు ప్రత్యేకాధికారులను నియమించారు. వీరంతా క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వస్తున్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే రాయితీలు కూడా వెంటనే ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం కాలపరిమితితో రాయితీ మొత్తాన్ని రైతులకు అందచేస్తున్నారు. దీంతో ఎక్కువ మంది రైతులు ఈ పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు.

ఇప్పటివరకు 1500 ఎకరాల్లో సాగు

ఈ ఏడాది జిల్లాలో 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1500 ఎకరాల్లో సాగు చేశారు. మరో 2546 ఎకరాల్లో పంటల సాగుకు రైతులు ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీటికి సంబంధించిన పరిశీలన జరుగుతోంది. ఈ దరఖాస్తులు పరిశీలించి డిసెంబర్ చివరి నాటికి 2,546 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రక్రియ పూర్తిచేస్తామని జిల్లా ఉద్యానశాఖ అధికారి సురేష్ తెలిపారు. అలాగే మార్చి నాటికి మరో 3వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తద్వారా ఈ ఏడాది లక్ష్యాన్ని అధిగమిస్తామని ఆయన వెల్లడించారు.

భారీగా ప్రోత్సాహకాలు

రానున్న పదేళ్లలో ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వీటి సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పంట సాగు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకం అందచేస్తున్నాయి. ఇందులో భాగంగా కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయిస్తున్నాయి. మొక్కలను రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందచేస్తుంది. ఎకరానికి 57 మొక్కలు అవసరం కాగా, వీటన్నింటిని రాయితీతో సరఫరా చేస్తుంది. ఒక్కో మొక్క ఖరీదు రూ.200 వరకు ఉండగా, వీటిని రూ.20 చొప్పున అధికారులు అందచేస్తున్నారు. అలాగే ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందచేస్తోంది. డ్రిప్ పరికరాలకు ఎస్సీ, ఎస్టీలకు 100శాతం సబ్సిడీ ఇస్తుండగా వెనుకబడిన తరగతుల వారికి 90శాతం, ఇతర రైతులకు 80శాతం సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నారు. గరిష్ఠంగా 12.5 ఎకరాలకు డ్రిప్‌పై సబ్సిడీ ఇస్తున్నారు. అలాగే పంట కోసిన అనంతరం రైతులకు గిట్టుబాటు ధర స్థానికంగానే కల్పించేందుకు ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టింది. పామాయిల్ గింజలను కంపెనీలు నేరుగా రైతుల నుంచి సేకరించి స్థానికంగానే వీటి నుంచి నూనెను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం పామాయిల్ ఉత్పత్తి కర్మాగారాలను స్థానికంగానే ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఐదు కంపెనీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

షాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మేమెంతో మాకంత రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. ఈమేరకు షాబాద్‌లో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష సోమవారం 30వ రోజుకు చేరింది. రచయిత అందెశ్రీకి పూలమాలవేసి నివాళులర్పించారు. దీక్షలో కుమ్మరిగూడ గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బీసీలకు రావల్సిన న్యాయమైన రిజర్వేషన్ శాతాన్ని కొందరు కుట్రతో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నాయకులు రవీందర్‌గౌడ్, లింగం, వెంకటయ్య, రాము, శ్రీనివాస్, గౌరీశ్వర్, మల్లేశ్, కిరణ్, అన్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కడ్తాల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కుమారి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏపీఎం రాములు, సమాఖ్య సభ్యులతో కలిసి కుమారి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుజాత, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

ఆమనగల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): చనిపోయిన వానరానికి ఆమనగల్లు మున్సిపాలిటీ జంగారెడ్డిపల్లికి చెందిన నాయకులు, ఆంజనేయస్వామి భక్తులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అంతిరింతిరి కొండ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వానరాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. గాయపడగా స్థానికులు ఆమనగల్లు పశు వైద్యశాలకు తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. వానరాన్ని గుడి సమీపంలో పూడ్చి అంత్యక్రియలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.



సీసీఐ ప్రతినిధికి వినతిపత్రం ఇస్తున్న పత్యానాయక్, నాయకులు

దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ఆమనగల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విధానాలు దళారీ వ్యవస్థను ప్రోత్సహించేలా ఉన్నాయని బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎకరాకు 7క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామన్న నిబంధనను ఎత్తివేయాలని, వర్షాల నేపథ్యంలో పత్తి తడిసినందున తేమ శాతాన్ని 18-20కి పెంచి కొనుగోలు చేయాలని, దళారి వ్యవస్థను నిర్మూలించాలని కోరుతూ సీసీఐ ప్రతినిధికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, పంతూనాయక్, వెంకటేష్, రమేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

మహేశ్వరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీజే గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఈనెల 17న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కల్వకోల్‌లో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. నాయకులు బక్కని రవి, నర్సింహ, ఎర్ర గణేష్, అశోక్, అనిల్, బాలరాజు, నవీన్, సుదర్శన్, నాగభూషణం పాల్గొన్నారు.

ముగిసిన 'జంపింగ్ చాంపియన్‌షిప్' పోటీలు

శంకర్‌పల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఈక్వెస్ట్రియన్ అసోసియేషన్ (టీఎస్‌ఈఏ) ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ స్టేట్ షో జంపింగ్ చాంపియన్‌షిప్-2025 పోటీలు మండలంలోని మీర్జాగూడలోని నాసర్ పోలో అండ్ ఈక్వెస్ట్రియన్ అకాడమీలో సోమవారం సందడిగా ముగిశాయి. ఈ పోటీల్లో జూనియర్ అండర్-14 టాప్ స్కోర్, ఓపెన్ టాప్ స్కోర్ కేటగిరీలలో తుది రౌండ్‌లు జరిగాయి. పలు రాష్ట్రాలకు చెందిన అకాడమీల రైడర్లు పోటీపడ్డారు. 100, 105 సెంటీమీటర్ల, జంపింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన రైడర్లకు నాసర్ ఎడ్యుకేషన్ సొసైటీ సీఈవో మీర్ హఫీజుద్దీన్ అహ్మద్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బేగం సల్వాఖాన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మీర్ జమాలుద్దీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రెండున్నరేళ్లవుతున్నా..!

(ఐదో పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తిచేయాలని పలుమార్లు మండల అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యలు స్పందించి పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని గొల్లగూడ గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న గొల్లగూడ పంచాయతీ కార్యాలయం

ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయం

గత ప్రభుత్వ హయాంలో గొల్లగూడ నూతన పంచాయతీగా ఏర్పాటైంది. సొంత భవనం లేకపోవడంతో గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలికంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కాగా, ఇప్పటికీ అందులోనే కొనసాగుతోంది.

అధికారులు పట్టించుకోవడం లేదు



కొత్త గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండాలని గ్రామస్తులందరం కలిసి ఎ మ్మెల్యే యాదయ్యను కోరాం. నిధులు మంజూరు చేయడంతోపాటు భవన నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ సగం పనులు చేసి చేతులు ఎత్తేశాడు. ఇదే విషయమై పలుమార్లు మండల స్థాయి అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- నర్సింలు, మాజీ వార్డుసభ్యుడు, గొల్లగూడ

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కేశంపేట/కడ్తాల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొనాయపల్లిలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిపూజ చేశారు. గ్రామానికి నూతనంగా మంజూరైన ఇళ్లకు ముగ్గు పోశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకుగాను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, సొప్పరి జంగయ్య, గ్యార సురేష్, రంగు శ్రీనివాసులు, కృష్ణయ్య, మహేందర్, గణేష్, రాము, గిరి, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆమనగల్లు ఏఎంసీ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం ఆయయన మంజూరు పత్రాలు అందజేశారు. స్థానిక నాయకులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆకాంక్షలకనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కడ్తాల ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యదర్శి అల్లాజీ, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంకి శ్రీను, జహంగీర్‌బాబా, నాయకులు జంగయ్య, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : కొనాయపల్లిలో భూమిపూజ చేస్తున్న సభ్యులు

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు

ఆమనగల్లు/మహేశ్వరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సీడీపీవో శాంతిరేఖ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్(బాలికలు)లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నాషాముక్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ఇన్‌చార్జి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సీడీపీవో శాంతిరేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహలవల్ల కలిగే అనర్థాలగురించి అవగాహన కల్పించారు. ఏఎస్ఐ రాంరెడ్డి, హెచ్ఎం రామలక్ష్మి, టీచర్లు ఉన్నారు. అలాగే బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని మహేశ్వరం సీడీపీవో శాంతిశ్రీ అన్నారు. మండల పరిధిలోని తుమ్మలూరు జడ్పీహైస్కూల్‌లో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లకు 18 ఏళ్లు నిండేంత వరకు వివాహాలు చేయకూడదన్నారు. ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆమనగల్లు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీడీపీవో శాంతిరేఖ

నాణ్యమైన భోజనం అందించాలి

కేశంపేట/కొత్తూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఇన్‌చార్జీ ఎంఈవో చంద్రశేఖర్ సూచించారు. సోమవారం పాటిగడ్డ సమీపంలోని కేశంపేట కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పంపిణీ పరిశీలించి అక్కడే భోజనం చేశారు. కూరగాయలు శుభ్రంగా ఉండే ప్రదేశాల్లో ఉంచాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేకాధికారి గౌసియాకు సూచించారు. అలాగే కేజీబీవీలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, భోజనాన్ని అందించాలని కొత్తూరు ఎంపీడీవో అరుంధతి ఉపాధ్యాయులకు సూచించారు. కొత్తూరులోని కేజీబీవీని ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలోని హాజరు పట్టికను పరిశీలించి.. విద్యాభ్యాసం గురించి ఆరా తీసారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని హాస్టల్ వార్డెన్ ప్రియాంకను ఆదేశించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

శంషాబాద్ రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌మండలంలోని షాపూర్ బ్రిలియంట్ విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చారు. నల్గొండ జిల్లా దేవరకొండలో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 9న శ్రీ చైతన్య మాస్టర్ ఫస్ట్ నేషనల్ ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే టోర్నమెంట్ నిర్వహించారు. బ్రిలియంట్ విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో సత్తా చాటారు. ఈమేరకు కరాటే మాస్టర్ శివకృష్ణగౌడ్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు తెలిపారు. ఈమేరకు పాఠశాల డైరెక్టర్ సోల్మన్ రాజ్, నెస్సీ పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

వండర్‌లా సేవలు అభినందనీయం

మహేశ్వరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విపత్తు నిర్వహణ, భారీ వర్షాల సమయంలో అత్యవసర చర్యలకు, పారిశుధ్య కార్యకలాపాలకు ఉపయోగపడే వాహనాన్ని వండర్‌లా యాజమాన్యం అందించడం ఎంతో అభినందనీయమని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి అన్నారు. సోమవారం వండర్‌లా ప్రతినిధుల బృందం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో డస్టర్ మేనేజ్‌మెంట్ వాహనాన్ని సీఎస్ఆర్ ఫండ్ ద్వారా వితరణ చేశారు. వండర్‌లా ప్రతినిధులు మధుసూదన్, రాంబాబు, రతీష్ మౌలి, మధు, సత్యనారాయణచారి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని అందిస్తున్న ప్రతినిధులు

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

మొయినాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : మారుతున్న కాలనికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఐఐటీ పాలక్కడ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కేశవన్ సూచించారు. సోమవారం మొయినాబాద్ మండలంలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ-అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో అడ్వాన్సెస్ ఇన్ 3డీ ప్రింటింగ్ అండ్ డిజైన్ ఫర్ మోడ్రన్ మాన్యుఫ్యాక్చరింగ్ అనే అంశంపై ఏఐసీటీఈ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ కేశవన్ మాట్లాడుతూ.. మారుతున్న కాలనికి అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థులు రాణించాలని సూచించారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి దేశఅభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

నూనెగింజల సాగుతో లాభాలు

షాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నూనె గింజల సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి సతీశ్, షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో రైతులకు ఉచితంగా కుసుమ విత్తనాలను అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులు నూనెగింజల సాగుతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

మొలకెత్తని బీట్‌రూట్ విత్తనాలు

- వాపోయిన రైతులు

చేవెళ్ల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందవాడలో ఇటీవల రైతులు మహికో కంపెనీకి చెందిన బీట్‌రూట్ విత్తనాలు పొలంలో విత్తితే విత్తనాలు మొలకెత్తలేదని పలువురు రైతులు, భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల మండలంలోని వ్యవసాయ అధికారి శంకర్ లాల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ గ్రామంలో చాలా మంది రైతులు బీట్‌రూట్ విత్తనాలు పొలంలో చల్లితే మొలకెత్తలేదన్నారు. కంపెనీ లాట్‌నెంబర్ 107846, 112444.. మొత్తం 117 ప్యాకెట్లు కొనుగోలు చేసి పొలంలో చల్లితే మొలకలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చేవెళ్ల/శంకర్‌పల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఈ నెల 7న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయారా అనే కథనానికి ప్రభుత్వం స్పందించింది. దాంతో సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. పీసీబీ మెంబర్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ రాములు, మండల మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజాఆగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, భీమయ్య, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, పాండుయాదవ్, లక్ష్మారెడ్డి, మల్లేష్, జనార్దన్, తదితరులు ఉన్నారు. శంకర్‌పల్లి మండలం మహలింగాపురం, అలంఖాన్‌గూడ, చందిప్ప, కొండకల్, ఇరుకుంట తండా, దొంతన్‌పల్లి తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్ల ఏర్పాటుకు రూ.కోటీ 30 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాగా, ఇరుకుంటతండాకు చెందిన ఓ మహిళ తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఎమ్మెల్యే కాళ్లపైపడటంతోఆయన ఇల్లు ఇచ్చేలా కృషి చేయాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యకు సూచించారు.



చేవెళ్ల : మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదయ్య

గీత కార్మికుల బకాయిలు చెల్లించాలి

చేవెళ్ల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇవ్వాల్సిన రూ.13 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుభాన్‌గౌడ్, మండలాధ్యక్షుడు ఎం.సుధాకర్ గౌడ్ తెలిపారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం అధికారులకు గీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రమిచ్చారు. తాటివనం పెంచడానికి 10 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. నాయకులు కృష్ణగౌడ్, ప్రభుగౌడ్, సుభాన్‌గౌడ్ తదితరులున్నారు.